జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 26 డిసెంబర్ 2025 పేజీలు : 14







2 లో..

## లోకరక్షకుడు క్రీస్తు జన్మదినమే క్రిస్మస్



2 లో..

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు

-సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకాల్లో అవినీతికి తావు లేదు
-రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### యేసుక్రీస్తు బోధనలు ప్రేమ,శాంతి,సేవా భావాన్ని

# మనకు గుర్తు చేస్తాయి

డిసెంబర్ నెల తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని నింపిన నెల
డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు..తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నది
యేసు ప్రభువు కృపతో ప్రజలు అంతా ఆనందంగా ఉండాలని
నల్లగొండ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)**

క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లోనీ పురాతన సేయింటినరీ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న మంత్రి,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ సోదర,...మిగతా 2లో

### రాష్ట్ర క్రీడలకు బయలుదేరిన యాదాద్రి

## సీనియర్స్ కబడ్డీ జట్టు


**ఆలేరు డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

డిసెంబర్ 25 నుండి 28 వరకు కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో జరుగు రాష్ట్ర సీనియర్ బాల బాలికల క్రీడ పోటీలకు ఆలేరు పట్టణానికి చెందిన బాల బాలికల జట్టు ఆలేరు బస్టాండ్ నుండి గురువారం క్రీడాకారులు బయలుదేరారు. ఈ సందర్భంగా సీరియస్ జర్నలిస్ట్ ఎర్ర జాన్సన్ వారికి వీడ్కోలు తెలిపారు. అనంతరం కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేందర్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ విజయ, రమేష్ రెడ్డి, ఖాదర్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య, కళ్యాణ్ దళపతి, రాహుల్ ,తేజ ,ఈశ్వర్ అనిల్ ,తేజ పాల్గొన్నారు.



## యాదాద్రి నృసింహుని దర్శనం కోసం పోటెత్తిన భక్తులు..

2



### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ

## విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట డిసెంబర్25(ప్రజా జ్యోతి)**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆలేరు నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకుంటున్నారని. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# యేసుక్రీస్తు బోధనలు ప్రేమ,శాంతి,సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయి

**డిసెంబర్ నెల తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని నింపిన నెల**

**డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు..తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు**

**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నది**

**యేసు ప్రభువు కృపతో ప్రజలు అంతా ఆనందంగా ఉండాలని**

**నల్లగొండ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పురాతన సేయింటినరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో వేలాది మందితో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి,త్యాగం,సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయన్నారు. మిషనరీలు, హాస్పిటల్స్ సేవా భావంలో క్రైస్తవులు ముందుంటారన్నారు. యేసు బోధనలు శాంతిని,ప్రేమను కోరుకునే విధంగా ఉంటాయని,శత్రువును సైతం క్షమించే గుణం కలిగి ఉండాలనే ఆయన బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయం అన్నారు. డిసెంబర్ నెల అంటే తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని నింపిన నెల అని,డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు ఒకే రోజు కావడం మన అదృష్టమన్నారు. తెలంగాణ రాష్ట్రం




ఏర్పడి పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళు ్ల,సన్నబియ్యం లాంటి మానవీయ కోణంలో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న.. ముఖ్యమంత్రి ,మంత్రులం సమష్టిగా పనిచేస్తూ.. రాష్ట్రాన్ని రెండేళ్లుగా క్రమంగా గాడిన పెడుతున్నామని అన్నారు. యేసు ప్రభువు కృపతో ప్రజలు అంతా ఆనందంగా ఉండాలని,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, విలియమ్స్, క్రిస్టోఫర్, పసల శౌరయ్య, ప్రవీణ్, ఆనంద్ ప్రసాద్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు

**-సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకాల్లో అవినీతికి తావు లేదు**

**-రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

అర్హులైన ప్రజలందరికీ త్వరలో ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా పట్టణంలోని పలు చర్చలను సందర్శించారు,అనంతరం శ్రీలక్ష్మి నరసింహా పంక్షన్ హాల్ లలో నిర్వహించిన ప్రార్థనలో మంత్రి ఉత్తమ్ పాల్గొని కేకే కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు పుట్టినరోజు సందర్భంగా దైవ సన్నిధిలో మిమ్మల్ని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రేమ, త్యాగం, మానవత్వానికి ప్రతీక అయిన క్రిస్ మస్ పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యలతో వెలుగులు నింపాలని ఏసు క్రీస్తును కోరుకుంటునట్లు ప్రజలందరికీ హృదయపూర్వక క్రిస్ మస్ శుభాకాంక్షలు తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు త్వరలో నిర్మాణం పూర్తవుతాయని, త్వరలో అధికారులు దరఖాస్తులు స్వీకరించి, పరిశీలించి అర్హుల జాబితా తయారు చేస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిబంధనల మేరకే సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు కేటాయింపు జరుగుతుందని అర్హులైన పేదలందరకి ఇల్లులు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లులు ఇంటి స్థలం ఉన్న వారికి మాత్రమే కేటాయించడం జరుగుతుంది కానీ సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇంటి స్థలం ఉన్న, లేకపోయినా అర్హులైన అందరికీ మంజూరు చేస్తామన్నారు. రామస్వామి గుట్ట వద్ద ఒకే చోట 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లుల నిర్మాణం పూర్తవటంతో మంత్రి ఉత్తమ్ 13 సంవత్సరాల కృషి ఫలించి అందుబాటులోకి రాబోతున్నాయని అన్నారు. ఈ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణిలో ఎవరికి ఒక్క పైసా కూడా ఇవ్వకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా అర్హత మేరకే పారదర్శకంగా పంపిణీ చేస్తారన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కు చర్చి పెద్దలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన్నీరు మల్లికార్జునరావు, ఎండి. అజీజ్ పాషా, యరగాని నాగన్న గౌడ్, కోతి సంపత్ రెడ్డి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కోల్లపూడి యోహాన్, కోల్లపూడి దయాకర్, దగ్గుబాటి బాబురావు, కోల్లపూడి చంటి, వివిధ చర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోకరక్షకుడు క్రీస్తు జన్మదినమే క్రిస్మస్

**బేతెస్థ ఖాసీంపేటలో 100 మంది వితంతులకు,వృద్ధులకు,పేద మహిళలకు చీరెలు పంపిణి**

**బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపాలిటీ 4వ వార్డు ఖాసీంపేటలో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ తల్లి తండ్రులు దుర్గం వెంకటయ్య మైసమ్మ చేతుల మీదుగా 100 మంది వితంతులకు, వృద్ధులకు, పేద మహిళలకు చీరెలు పంపిణి చేశారు.బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ లోకరక్షకుడు క్రీస్తూ జన్మదినమే క్రిస్మస్ అని,పాపులను రక్షించుటకు ఏసు క్రీస్తు ప్రభువు లోకమునకు వచ్చాడని,సర్వ మానవులను దేవుడు ఒక్కడేనని క్రైస్తవుల విశ్వాసమని అన్నారు.యేసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్చ్ బిషప్ యం.పి.హెచ్.హెచ్. మోజెస్, తీతు సుధాకర్, బాబు, కిరణ్, జానయ్య, వెంకన్న, యేసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి నృసింహుని దర్శనం కోసం పోటెత్తిన భక్తులు..

వరుస సెలవులతో భక్తులతో కటికటలాడిన యాదాద్రి దేవస్థానం..

యాదగిరిగుట్ట,డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు. కొండ కింది పార్కింగ్ లో రద్దీగా మారిన వాహనాలు. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. గురువారం వరుసగా రెండు రోజులు సెలవు దినం కావడంతో హైదరాబాద్ పట్టణం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో యాదగిరిగుట్టకు పైనమయ్యారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసి ముక్కలు చెల్లించుకున్నారు. స్వామివారి దేవాలయంలో ధనుర్మాస పూజలు ఆరవ రోజుకు చేరుకున్నాయి.. తిరుప్పావై ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. కింద పార్కింగ్ స్థలం నుండి కొండమీది వరకు వాహనాలతో రద్దీగా మారింది. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని సదుపాయాలు కల్పించాలని ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు.



# శాంతి ప్రేమను పంచిన ఏసుక్రీస్తు

**హాలియా,డిసెంబర్25(ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరికి శాంతి ప్రేమని పంచుతూ ఉన్నత మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు మార్గమును అనుసరించాలని కోరుకుంటూ ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ ప్రేమ విందు వేడుకలను పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు నంద్యాల ఎలీషా రావు కమిటీ సేవకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రైస్తవులకు క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుముల మండల తహసిల్దార్ రఘు ఆర్ ఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని కోరారు.క్రిస్మస్ కేకును కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫెలోషిప్ కమిటీ ఉపాధ్యక్షుడు అంబటి సీమోన్, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ,హోసన్న, మందిర్ ఏసన్న,మేదరి రాజు పాల్, మీ సురేష్,గడ్డమీది మోషే,అంబటి మనోహర్,పులిగొర్ల పిలిప్,బ్రదర్ జోసఫ్,కిన్నెర డేవిడ్, నామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# తండావాసుల ఏళ్ల నాటి కల నెరవేర్చిన "ఎమ్మెల్యే కుంభం"



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

మండలంలోని రామలింగంపల్లి తండా గ్రామంలో స్మశాన వాటికకు రోడ్డు లేక తండావాసులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో రోడ్డు నిర్మాణం పూర్తై గ్రామస్తుల కల నెరవేరింది. ఈ రోడ్డు వల్ల తమ బాధలు తీరాయని తండావాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండు గణేష్, కాంగ్రెస్ నాయకులు మండల అరుణ నరసింహాతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లగొండ రిషిక్ పుట్టినరోజున 100మందికి అన్నదానం



**నార్కట్ పల్లి, డిసెంబర్ 25,( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని నల్లగొండ నాగరాజు స్వాతి కుమారుడు నల్లగొండ రిషిక్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికి 100మందికి అన్నదానం చేశారు.నల్లగొండ నాగరాజు మాట్లాడుతూ.. నా కొడుకు ఇటీవల అకాల మరణం చెందిన కానీ నా కొడుకు కోరిక అనుసరిస్తూ నిరుపేదల ఆకలి తీర్చాలి అనుకున్నాం,మనం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు ద్వారాప్రతిరోజు నిరుపేలకూ 2పూటల అన్నం అందిచటం గొప్ప విషయం, నా కొడుకు పుట్టినరోజున ఇంతమంది ఆకలికీ మేలు చేయటం లక్షలు సంపాదించన ఈ సంతోషం దొరకదు. మా ముఖ్యమైన రోజులను ఇంతమంది నిరుపేదల మధ్య జరపటం చాలా సంతోషంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో బొంబాయిశ్రీను, వడ్డెగోని రామలింగం, నడింపల్లి వెంకన్న, పాలకూరి రమేష్,పసునూరి సంపత్,రేపాల భాస్కర్ రాంబాబు గర్రె వెంకన్న పాల్గొన్నారు.

## మాత నగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కోదాడ టౌన్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):



క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని మాత నగర్ (బీసీఎం కాలనీ)లో ఉన్న కల్వరి వెలుగు ప్రార్థనా మందిరంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలారం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్, కందిబండ గ్రామ సర్పంచ్ గోపి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రార్థనా మందిరంలో పాస్టర్ సుందర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ప్రేమ, శాంతి, ఐక్యత సందేశాన్ని క్రీస్తు జన్మ మనకు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వం, మానవత్వ విలువలను పెంపొందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలతో మెలగాలని ఆకాంక్షించారు.వేడుకల్లో క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ గా కీర్తి యలమంచయ్యగౌడ్

**పెన్ పహాడ్ మండలం డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**





మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో గత వంద సంవత్సరాలుగా భక్తుల కోర్కెలు తీర్చే శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర మహోత్సవం సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో భాగంగా కీర్తి యలమంచయ్య గౌడ్ ను శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం కమిటీ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరేడ్డి సీతారాం రెడ్డి. మాజీ ఎంపిటిసి జూలకంటి వెంకట్ రెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి .దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి. బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జూలకంటి శ్రీనివాస్ రెడ్డి. సిపిఎం జిల్లా నాయకులు మడ్డి అంజిబాబు గౌడ్. నలబోలు లింగారెడ్డి. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గుడుపూరి అనిత వీరబ్రహ్మం. గుడుపూరి మహేశ్వరి శోభన్ బాబు. కొండమీది పిచ్చయ్య. కొండమీది వెంకన్న. పరెడ్డి లక్ష్మి సైదిరెడ్డి. జాల సక్కుబాయమ్మ గోపయ్య. బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సహకారంతో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండమీది వెంకన్న. మాజీ ఎంపీటీసీ గొల్లగోపుల వీరమ్మ గురవయ్య. బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు సొంటి శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్యదర్శి సభ్యులు చేర్యాల శంకర్. జూలకంటి రాజశేఖర్ రెడ్డి. వేణు రెడ్డి,జూలకంటి గోపిరెడ్డి. మాజీ వార్డు సభ్యులు దేశగాని సతీష్. పరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కొండమీది గోపి ఆర్.ఎం.పి. ఆవుల అమృతం. ఆవుల కనకయ్య. నూకల శ్రీనివాస్ రెడ్డి,జూలకంటి సుధాకర్ రెడ్డి. మునగలేటి వెంకటేష్. కొండమీది సుధాకర్. కొండమీది సోమయ్య మోదుగు చిన్న వెంకటరెడ్డి. మోదుగు నరేందర్ రెడ్డి,మోదుగు రమణారెడ్డి. వెన్న జాన్ రెడ్డి . సంనకరమద్ది జాన్ రెడ్డి. నలబోలు ప్రభాకర్ రెడ్డి. నలబోలు శ్రీపాల్ రెడ్డి. చలసాని రాజేష్. పొదిల వీరయ్య. సురభి పాండు. మారోజు శ్రీనివాస చారి, దేశగాని శ్రీరాములు,దేశగాని శ్రీనివాస్. గుర్రం లక్ష్మారెడ్డి. వెన్న (పాల )గోపి రెడ్డి. పొదిల చిన్న వీరయ్య. గుడిపూడి సంతోష్. బెల్లంకొండ నరేష్. సురభి అనిల్. కీర్తి శ్రీనివాస్. పందుల మధు. తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



ఆత్మకూరు గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలను ఐక్యతతో జరుపుకోవడం గ్రామ సంస్కృతికి బలం చేకూరుస్తుందని అన్నారు. వేడుకల్లో కేక్ కటింగ్ చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి వార్డు సభ్యులు గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా సర్పంచిగా ఎన్నికైన బలుగూరి స్నేహ దుర్గయ్యను సన్మానించిన బాల్యమిత్రుడు

కోదాడ టౌన్,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):

కోదాడ గణపవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన బల్గూరి స్నేహ దుర్గయ్య నివాసంలో బాల్యమిత్రుడు రామలక్ష్మిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి శాలువా, బొకేతో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ నా బాల్యమిత్రుడు దుర్గయ్య సతీమణి స్నేహ గణపవరం గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిన్ను నమ్మి ఓట్లు వేసిన గ్రామ ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జవాజి నాగేశ్వరరావు, సానికొమ్ము తరుణ్ రెడ్డి, కొండా ధనమూర్తి, అమరగాని లక్ష్మయ్య, పోశం శ్రీను, ముసిని శ్రీను, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## షాలోమ్ బాప్టిస్ట్ చర్చి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గుండాల, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):

మండలంలోని అనంతారం గ్రామంలో ఉన్న షాలోమ్ బాప్టిస్ట్ చర్చి లో క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కుమార్ మాట్లాడుతూ క్రీస్తు జనన సందేశాన్ని వివరిస్తూ,యేసు క్రీస్తు బోధనలు మానవాళికి శాంతి,ప్రేమ,క్షమాగుణాలను చాటుతున్నాయని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పెండ్యాల వినోద్,ఉప సర్పంచ్ గడ్డం సంపత్ హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో మాజీ సర్పంచ్,సీనియర్ నాయకులు కుమ్మరికుంట్ల రాజరత్నం,సోఫియా రంజిత్ కుమార్,శ్యామ్ సుధ,సత్యానందం,ధనమ్మ,అన్నమ్మ,రూతమ్మ రాజు,అనిల్,సల్మాన్, ప్రభాస్,అవ్యవహిని,ప్రసన్న తదితరులు పాల్గొని వేడుకలను మరింత శోభాయమానం చేశారు.



# పోచంపల్లి... భువనగిరి బస్సులు లేకపోయే ప్రయాణం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)




భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రం నుండి అలాగే పరిసర గ్రామాల నుండి జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన సంఖ్యలో బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రయాణం అఘోరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సులు చాలా అరుదుగా ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి గమ్యస్థానానికి చేరుకోలేకపోతున్నారు. ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే వారు గంటల తరబడి బస్‌స్టాప్‌లలో నిరీక్షించాల్సి వస్తోందని చెబుతున్నారు. బస్సుల కొరత కారణంగా ప్రజలు ప్రైవేట్ వాహనాలు, ఆటోలు ఆశ్రయించాల్సి వస్తుండగా, దీనివల్ల అదనపు ఆర్థిక భారం పడుతోందని వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పోచంపల్లి..భువనగిరి మార్గంలో బస్సుల సంఖ్య పెంచి, క్రమబద్ధమైన సర్వీసులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రవాణా సౌకర్యం మెరుగుపడితే విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు ఊరట కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన వేడుకలు



భూదాన్ పొచంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)

మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్పేయి పుట్టినరోజు సందర్భంగా భూధాన్ పొచంపల్లి పట్టణ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వాజ్పేయి సేవలు, నాయకత్వం, ప్రజాసేవా దృక్పథం గుర్తుచేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ దబ్బికారి సాయిష్, మండల ప్రెసిడెంట్ మేకల రవీందర్ రెడ్డి, జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, టౌన్ ప్రధాన కార్యదర్శులు ఏ. శ్రీను, జి. ప్రభాకర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సి హెచ్ అంబదాస్, సీనియర్ నాయకులు సి హెచ్ బిక్షపతి, వి రాజు, అంజయ్య, మధుసూదన్ రెడ్డి, మండల బీజేవైఎం నాయకులు మేకల చంద్రవాస్, సిద్ధ గోని భాను, కే శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన ..యడవెల్లివల్లభ రెడ్డి



నిడమానూరు, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):

రాజన్నగూడెం సర్పంచ్ గా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పాక లింగయ్య, ఉపసర్పంచ్ దేవిరెడ్డి నాగిరెడ్డిలను గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ఎడవెల్లి వల్లభ రెడ్డి సన్మానించారు . ఈసందర్భంగా రాజన్నగూడెం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు అభినందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నిడమానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, పిసిసి డెలికేటెడ్ సభ్యులు ముంగి శివ మారయ్య ,రాజన్నగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల అశోక్ ,యువ నాయకులు మండలి నాగేందర్, తదితరులు,పాల్గొన్నారు.

## మురళి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం



ఆలేరు డిసెంబర్ 25( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన పూజారి మురళి ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూకంటి బాబు వారి కుటుంబ సభ్యులకు గురువారం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య, వాడు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చింతలపాలెం విద్యుత్ ఏఈగా సైదయ్య



చింతలపాలెం డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ గా సైదయ్య గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో నడిగూడెం ఏఈగా సేవలందించిన ఆయన బదిలీపై చింతలపాలెం మండలానికి వచ్చినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ శాఖ ఉద్యోగులు ఏఈ సైదయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సాయిబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్లు పాషా, నరసింహారావు, లైన్‌మెన్ వీరబాబు, ఎండీ అలీం, శ్రీనివాస్ నాయక్, కృష్ణారెడ్డి, ఆర్టిజన్లు తిరుపతి, జోనెస్ రెడ్డి, చిన్నకోటి, నర్సయ్య, మీటర్ రీడర్లు జీలాని, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు శాంతి మార్గం సమాజానికి మేలు

కొండ సైదులు గౌడ్

వృద్ధ మహిళలకు వితంతువులకు చీరలు పంపిణీ



గరిడేపల్లి,డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి):

ఏసుక్రీస్తు చూపిన ప్రేమ త్యాగం ఈ సమాజానికి ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు సమాజంలో సేవ దృక్పథంతో ముందుకు సాగాలని గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో కల్వరి దార చర్చి మందిరంలో పాస్టర్ లక్కమల్ల మోజెస్ పాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమర గాని రవితేజ జ్ఞాపకార్థం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో వితంతువులకు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గం శాంతి మార్గమని అందుకే ఆయనను కరుణామయుడు అంటారని అందుకే ఆయన మార్గాన్ని ఎంచుకొని శాంతి మార్గం వైపు ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కొండ మంగమ్మ,కీత పాపమ్మ,ప్రభాకర్,భవాని, దొంతగాని విజయలక్ష్మి,అంజయ్య, సుజాత,ఎఫ్సిబా,బాల్దూరి పద్మ పలువురు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి ప్రజలే యజమానులు



నాంపల్లి, డిసెంబర్, 25,(ప్రజా జ్యోతి):గ్రామ పంచాయతీకి ప్రజలే యజమానులని గట్లమల్లేపల్లి సర్పంచ్ మల్లేపల్లి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఎవరు కావాలో ఏం కావాలో కనిపెట్టి ఓటుతో తీర్పు ఇచ్చారని, ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానన్నారు. ప్రజలకు సెల్ ఫోన్ నెట్వర్క్ సౌకర్యం కావాలని కోరుతున్నారు. ప్రజలు కోరుకున్న విధంగా మా టీమ్ కృషి చేస్తుందని అందులో సందేహం లేదని అన్నారు. ప్రజలు కూడా తమ వంతు సహాయం సహకారాన్ని గ్రామ పంచాయతీకి అందిస్తారని, ఇంటి పన్నులు చెల్లించడంలో నిర్మాణాలకు అవసరమైన పర్మిషన్స్ తీసుకోవడంలో సిబ్బందిని యిబ్బంది పెట్టకుండా వారికి తగిన తోడ్పాటు అందించాలని కోరారు.గ్రామంలో అందరికీ సమాన గౌరవం హక్కులు బాధ్యతలు ఉంటాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మనం కూడా మారాలి. మనం పిల్లల భవిష్యత్తు కోసమే కష్టపడాలి. వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత మనదే.ఈ రోజుల్లో విద్యతో పాటు ప్రజ్ఞ ప్రావీణ్యం లేకపోతే వెనకబడి పోతున్నాం.భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెంచుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.

# నార్మల్ మదర్ డెయిరీ చైర్మన్, బోర్డ్ డైరెక్టర్స్ వెంటనే రాజీనామా చేయాలి

## ఆలేరు మదర్ డైరీలో పాల ట్యాంకర్ను అడ్డుకున్న, వివిధ గ్రామ పాల సంఘ చైర్మన్లు, పాడి రైతులు

## సిపిఎం జిల్లా నాయకుడు ఎం.ఏ. ఇక్బాల్

**ఆలేరు డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

పాల బిల్లుల చెల్లింపుల విషయంలో పూర్తిగా విఫలమైన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి,%వీణ%, మరియుబోర్డు డైరెక్టర్స్ బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు ఎం.ఏ.ఇక్బాల్ డిమాండ్ చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పాల కేంద్రంలో వివిధ గ్రామాల పాల సంఘం చైర్మన్లు చేపట్టిన ధర్నాలో సంఘీభావం తెలిపారు. వివిధగ్రామ పాల సంఘాల చైర్మన్లు మదర్ డైరీ ట్యాంకర్ ను అడ్డుకొని,ట్యాంకర్ ఎదుట భారీ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు %హీూ%.ఎక్బాల్ మాట్లాడుతూ పాలు సరఫరా చేసిన రైతులకు నెలల తరబడి పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు తమ జీవనాధారంగా పాలపై ఆధారపడుతున్నప్పటికీ, చైర్మన్ , ఎండి నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించకపోతే రైతులతో కలిసి ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల అంతర్గత కొమ్ములాటల వల్ల మదర్ డైరీని మూతపడేయాలని కుట్ర జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని యాదగిరిగుట్ట దేవస్థానం నెయ్యి కాంట్రాక్టు వెంటనే తిరిగి మదర్ డైరీ కి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. మదర్ డైరీ సంస్థ ఇంతటి ఘోరమైన అప్పుల ఊబిలోకి కూరుకుపోయినప్పటికీ



సంస్థ %వీణ% గారు ఇప్పటివరకు ఈ లాభ నష్టాల పైన స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇకనైనా ఈ ఏం డి ని తొలగించి ఐఏఎస్ ఆఫీసర్ ను ఎండిగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల బిల్లుల చెల్లింపులకు ఆందోళన చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు భాస్కర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ స్వగ్రామంలోనే ఉండాలి....అలా చేస్తే సస్పెన్షన్ వేటు,ఉప సర్పంచ్ కు బాధ్యతలు

## -సర్పంచి పదవి అంటే బాధ్యత

## -విధి నిర్వహణలో విఫలమైతే వేటు తప్పదు

## -సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతలపై కొత్త కరదీపిక

**నిడమానూరు, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):**

పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీ అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉండి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కీలకమైన పునాది. ఇటీవలే తెలంగాణలో నూతన పాలక వర్గాలు కొలువుదీరిన నేపథ్యంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ఆధారంగా రూపొందించిన నూతన కరదీపికను విడుదల చేశారు. ఈ కరదీపిక సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పౌరుల బాధ్యతలను వివరిస్తూ, సుపరిపాలన దిశగా దిశానిర్దేశం చేస్తోంది. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్రను స్పష్టం చేస్తూ, నిధుల వినియోగం నుండి గ్రామసభల నిర్వహణ వరకు ఉన్న నిబంధనలను ఇందులో పొందుపరిచారు.

## -పంచాయతీలో సర్పంచి,ఉప సర్పంచి అత్యంత కీలక పాత్రధారులు

-గ్రామ పంచాయతీలో సర్పంచి, ఉప సర్పంచి అత్యంత కీలక పాత్రధారులు.సర్పంచి గ్రామ పరిధిలో అందుబాటులో లేనప్పుడు లేదా తాత్కాలికంగా విధుల నుండి తప్పుకున్నప్పుడు ఉప సర్పంచి ఆ బాధ్యతలను స్వీకరిస్తారు. ముఖ్యంగా నిధుల వినియోగంపై సర్పంచి, ఉప సర్పంచి ఉమ్మడి సంతకం చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది. వార్డు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను తీర్మానాల రూపంలో ప్రవేశపెట్టే హక్కును కలిగి ఉంటారు. ఒకవేళ వీరు అధికార దుర్వినియోగానికి పాల్పడితే.. జిల్లా కలెక్టర్ వారిని ఆరు నెలల పాటు సస్పెండ్ చేసే అధికారం ఉంటుంది. అలాగే, గ్రామాల్లో విద్యావంతులు, వయోవృద్ధులు, పదవీవిరమణ చేసిన ఉద్యోగులను కోఆప్షన్ సభ్యులుగా ఎంచుకోవడం ద్వారా వారి అనుభవాన్ని గ్రామాభివృద్ధికి వాడుకునే అవకాశం ఉంది.గ్రామ పంచాయతీల ప్రధాన విధుల గురించి చట్టంలోని సెక్షన్ 52(1) స్పష్టంగా వివరిస్తోంది. గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల నిర్వహణ, చెత్త సేకరణ వంటి పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి. హరితహారంలో భాగంగా ప్రతి ఇంటిలో కనీసం ఆరు మొక్కలు నాటడం, నాటిన మొక్కల్లో 85% బతికేలా చూడటం సర్పంచి యొక్క ముఖ్య బాధ్యత. వీధి దీపాల నిర్వహణ, ఆస్తి పన్నుల వసూలు, జనన-మరణాల నమోదు వంటి అధికారిక పనులతో పాటు బాల్య వివాహాలు, వరకట్నం వంటి సామాజిక దురాచారాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పంచాయతీపై ఉంది.

## -గ్రామసభలే పంచాయతీకి ప్రాణం ...

గ్రామసభలే పంచాయతీకి ప్రాణం వంటివి. ఏడాదికి ఆరుసార్లు (ప్రతి రెండు నెలలకు ఒకసారి) గ్రామసభలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి ప్రణాళికలను సమీక్షించాలి. పంచాయతీ కార్యదర్శి ఈ సభల నిర్వహణలో, రికార్డుల భద్రతలో, ప్రభుత్వ ఆదేశాల అమలులో సర్పంచికి తోడ్పడాలి. ఒకవేళ సర్పంచి తన అధికారాలను దుర్వినియోగం చేసినా, నిధులను దారి మళ్లించినా లేదా వరుసగా గ్రామసభలు నిర్వహించకపోయినా, కలెక్టర్ వారిని పదవి నుండి తొలగించవచ్చు. ఇలా తొలగించబడిన వారు ఆరేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఈ కఠిన నిబంధనలు ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేసేలా ప్రోత్సహించనున్నాయి.



# కొనుగోలులో ఈ పాస్ విధానం...

**-యూరియా పంపిణీ కోసం ప్రత్యేక యాప్**

**-భూ రికార్డుల ఆధారంగా సరఫరా**

**-పక్కదారి పట్టకుండా ఉండేందుకే..**


**-డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులు నార్మల్ గా కొనవచ్చు**

**- ఇక ఆన్లైన్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు**

నిడమనూరు, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి)

: రైతులకు అవసరమైన యూరియా ఎరువులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్ ను తీసుకొచ్చిందని నిడమనూరు ఏవో ముని కృష్ణ పేర్కొన్నారు.రైతులు ఇక నుంచి యాప్ ద్వారానే యూరియాను కొనుగోలు చేసుకోవచ్చు. ఇందుకోసం ఈ పాస్ విధానాన్ని మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలు అమలు చేస్తున్నారు. రైతులు ఏదో ఒక పంట వేసుకుంటేనే ఆయా పంటకు అవసరాన్ని బట్టి యూరియాను పొందే అవకాశం ఉంటుంది. గతంలో మాదిరిగా ఎంత పడితే అంత యూరియాను తీసుకునే అవకాశం ఉండదు. రైతులు ఏయే పంటలను సాగు చేసుకున్నారు. ఆయా పంటలకు ఎంత మేర యూరియా అవసరం ఉంటుందనే దాని ఆధారంగానే రైతులకు యూరియా అందజేస్తారు. పంటల



ఆధారంగా ఏయే పంటకు ఎంత యూరియా అవసరం ఉంటుందనేది శాస్త్రవేత్తల సూచనలు పరిగణలోకి తీసుకుని అంత మేర మాత్రమే సరఫరా చేసేందుకు నిబంధనలు తెచ్చారు. ఆయా జిల్లాలకు కేటాయించే యూరియా పక్కనే ఉన్న రాష్ట్రాలకు, పక్కనే ఉన్న జిల్లాలకు అక్రమంగా తరలుతోందని,దీంతో అవసరం ఉన్న రైతులకు అందకుండా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.అవసరం కంటే ఎక్కువ యూరియా ఉపయోగిస్తున్నారనే ఉద్దేశంతో కట్టడి చేస్తోంది. రైతులకు యాప్ ద్వారా యూరియాను పొందేందుకు వీలుగా వ్యవసాయ శాఖ కార్యాచరణ చేపట్టింది. డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులను మాత్రం గతంలో మాదిరిగానే కొనుగోలు చేసుకునే మినహాయింపు కల్పించారు.

**-పంటను బట్టి యూరియా సరఫరా**

రైతులు వేసుకున్న పంటను బట్టి యూరియా ఎరువు సరఫరా చేస్తారు. యూరియా ఎక్కువగా కావాలనే ఉద్దేశంతో వేసిన పంటను కాకుండా మరో పంటను యాప్ లో టిక్ చేస్తే పండించిన పంటను అమ్ముకునే సమయంలో ఇబ్బందులు ఏర్పడతాయి. చిన్న, సన్న కారు రైతులకు మాత్రం ఒకే విడతలో యూరియా అందించనుండగా, పెద్ద రైతులకు ఒకే సారి 20 నుంచి 30 బస్తాలు తీసుకెళితే ఇబ్బంది ఉంటుం దని.వారికి రెండు లేదా మూడు లేదా నాలుగు విడతల్లో యూరియా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కౌలు రైతులు సైతం బుక్ చేసుకొని ఎరువు పొందే సౌలభ్యం కల్పించారు. ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం ఎంట్రీ చేస్తే భూ యజమానికి ఓటీపీ వస్తుంది. దాన్ని కౌలురైతు తెలుసుకుని ఎంట్రీ చేయాలి. యూరియా ఎరువుల బుకింగ్ లో వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు కూడా బుక్ చేయాలనే ఆదేశాలు ఉన్నాయి.

**-యాప్ తో రైతుల ఇబ్బందులు తొలగిపోతాయి..**

యూరియా ఎరువులు పొందేందుకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ పూర్తి స్థాయిలో పని చేస్తుందని నిడమనూరు ఏవో ముని కృష్ణ అన్నారు. సోమవారం నుంచి యాప్ ను అమలులోకి తీసుకొచ్చారు. మొదటి రోజు నుంచి నిడమనూరు ప్రాంతంలో యాప్ పని చేస్తుండడంతో రైతులు యూరియా పొందడంతో రైతు హర్షం వ్యక్తంచేశారు .నిడమానూరు మండలంలో 37వేల ఎకరాల వరి సాగు చేస్తున్నారు.. సుమారుగా యూరియా 4వేల500మెట్రిక్ టన్నులు యాసంగి సీజన్ కు అవసరం ఉంది... బుధవారం ఒక్కరోజే నిడమానూరు మండల కేంద్రంలో ఆన్లైన్ మేరకు 40 టన్నులు యూరియా దిగుమతి అయింది. 31టన్నుల యూరియాని ఆన్లైన్ లో బుక్ చేసుకుని... డబ్బు లు చెల్లించి రైతులు యూరియా తీసుకొని వెళ్లారు.మిగిలిన (186బస్తాలు)9టన్నులు ఆన్లైన్ బుకింగ్ చేశారు...బుక్ చేసుకున్న వారు 24 గంటల లోపు డబ్బు చెల్లించి తీసుకొని వెళ్ళాలని సూచించారు. రెండు మూడు రోజుల్లో మండలానికి సరిపడా యూరియా నిల్వ ఉంటుందని రైతులు



తీసుకువెళ్ళాలని సూచించారు.. అదేవిధంగా వరిపంట ఉన్న ప్రాంతాల్లో మాత్రమే యాప్ పనిచేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో పనిచేస్తుందని చెబుతున్నారు.

**-ఇంటి వద్ద నుంచే పొందే అవకాశం:**

**-ఫర్టిలేజర్, బుకింగ్, యాప్ (మొబైల్ యాప్)**

ప్రత్యేక యాప్ తెచ్చినందున రైతులు తమకు అవసరమైన యూరియాను యాప్ ద్వారానే బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకునే సౌలభ్యం అందుబాటులోకి తెచ్చారు. సెల్ నంబర్, పట్టాదారు పాసుపుస్తకం ఉంటే సరిపోతుంది. అంతే కాకుండా యూరియా నిల్వలు ఏయే దుకాణంలో ఎంత మేర ఉన్నాయనేది దీని ద్వారా తెలుసుకునే వీలు కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిల్వలు కూడా చూసు కోవచ్చు. జిల్లాలో, మండలాల్లో, గ్రామాల్లోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఉన్న నిల్వలను ఇట్టే తెలుసుకోవచ్చు. రైతుల వద్ద స్మార్ట్ ఫోన్ లేకుంటే డీలర్ల వద్దకు వెళ్లి అవగాహన కలిగిన వాలంటరీలు నియమించారు..అదేవిధంగా వీరు ఎరువు లో దుకాణాల వద్ద కు వచ్చిన రైతులకు యాప్ పై అవగాహన కల్పించడం జరుగుతుంది.రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకుని, ఓటీపీ ద్వారా యూరియాను పొందవచ్చు.. అదేవిధంగా రైతులకు సాగు విస్తీర్ణాన్ని బట్టి దశల వారీగా యూరియా ను బుక్ చేసుకోని యూరియా వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం సీజన్ అనుగుణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా యూరియా ను ప్రైవేటు దుకాణాలు,సొసైటీల్లో యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# మండల పార్టీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



పాలకవీడు, డిశంబర్25(ప్రజా జ్యోతి):

పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో గురువారం రోజున మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ లుగా గెలిచిన పలు గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ వి సుబ్బారావు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ వి సుబ్బారావు మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని,జాన్ పహాడ్ దర్గా ఉర్స్ ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్ వచ్చినప్పుడు ఎంతో ఉత్సాహంగా స్వాగతం చెప్పే బాధ్యత అందరూ తీసుకోవాలని, కల్మెట్ తండ గ్రామంలో మన ప్రభుత్వం ఉన్నప్పుడే రామాలయ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేస్తానని అన్నారు.పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వారికి పథకాలు అందేలా చూడాలని, రాబోయే ఎం పి టీ సి ఎన్నికలకు సిద్ధం కావాలని, నాకు ఇంత గౌరవం ఇచ్చిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు, కార్యక్రమంలో కోమటికుంట, చెర్వుతండా,జానపహాడ్,జానపహాడ్ దర్గా కల్మెట్ తండా, శూన్యపహాడ్ గ్రామాల సర్పంచ్ లు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ సైదా నాయక్ , మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు జ్యోతి, బీసీ సెల్ నాగయ్య, శ్రీకాంత్, శేషు, ఎస్ కె బాలసైదా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి ఆశయాలు ఆలోచనలు ఆదర్శనీయం

హుజూర్ నగర్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)

కామ్రేడ్ పశ్య వెంకట్ రెడ్డి ఆశయాలు ఆలోచనలు ఆదర్శనీయమని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకుడు పశ్య వెంకట్ రెడ్డి ద్వితీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీ గల నాయకుడిగా,తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు.వెంకట్ రెడ్డి ఆశయాలు ఆలోచనలు ఆదర్శనీయమని దానిని కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ



సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్,మామిడి వెంకయ్య,జడ వెంకన్న,కందుల వెంకటేశ్వర్లు ,కుడి తొట్టి స్వామి,కందుల రమణ, రణ పంగు మాధవి,మంగయ్య, రాములు,ముస్తఫా,సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రీచ్ ఇండియా చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని బీబీ గూడెం రీచ్ ఇండియా చర్చ్ లో గురువారం పాస్టర్ రెవ డాక్టర్ లాకు నాయక్ ధరావత్,రెవ రేణుక లాకు నాయక్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా




నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో ప్రపంచ శాంతి,సేవ,సహనం,ప్రేమ కనిపిస్తాయని అన్నారు.ఏసు క్రీస్తు ప్రభువు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని అన్నారు.ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పౌల్, రమేష్, నగేష్,రాజేష్, సైదులు,హరి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం తొలిఅడుగు

**గ్రామస్తులతో కలిసి పనులు ప్రారంభించిన సర్పంచి**



చింతపల్లి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.స్థానిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేసేదిశగా అడుగులు వేస్తున్నారు.గురువారం నసర్లపల్లి గ్రామంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను,చెత్తాచెదారం డోజర్ తో తొలగించే కార్యక్రమాన్ని సర్పంచి పంబల మాలతి వెంకటయ్య చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి వడ్లకొండ నర్సింహ,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ రెవ డాక్టర్ సాంసన్ మామిడి గ్రేసమ్మ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు.ఏసు బోధనల ద్వారా అందరూ సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.ప్రేమ,కరుణ,సహనం,దాతృత్వం,త్యాగం,క్షమాగుణం ఏసుక్రీస్తు ప్రభువు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు.ఈ వేడుకలలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మామిడి రంజిత్,రజిత,పౌల్,సలోమి,మరియమ్మ ,ఫ్రాంకీ, సందీప్,శివకుమార్,పింకీ,సోనీ,అరుణ పాల్గొన్నారు.




# దళిత వ్యాపారిపై దాడి కేసులో పోలీసుల నిర్లక్ష్యం

## 48 గంటలు గడిచినా ప్రకాశ్ రెడ్డి నీ అరెస్ట్ చెయ్యని పోలీసులు




**ఆలేరు డిసెంబర్ 25( ప్రజా జ్యోతి)**

వెంచర్ డెవలప్‌మెంట్ పనుల పేరుతో రూ.30 లక్షలు తీసుకుని పనులు చేయకపోవడమే కాకుండా, కులం పేరుతో దూషించి అక్రమంగా నిర్బంధించారని ఆరోపిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన ఆలేరు మండలంలో కలకలం రేపింది. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారి సూరారం యాదగిరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను జనగామ జిల్లాలో పలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తున్నానని, అక్కడ ఒక వెంచర్ డెవలప్‌మెంట్ పనుల కోసం ఆరు నెలల క్రితం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన ప్రకాశ్ రెడ్డి అనే వ్యక్తికి రూ.30 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు వెంచర్ పనులు ప్రారంభించకపోవడంతో, డబ్బుల విషయమై అడగడానికి ప్రకాశ్ రెడ్డి గ్రామానికి వెళ్లానని చెప్పారు. ప్రకాశ్ రెడ్డి బావి వద్ద ఉన్నాడని తెలుసుకుని అక్కడికి వెళ్లి అడ్వాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరితే, “డబ్బులు ఇవ్వను%*% ఏం చేసుకుంటావో చేసుకో” అంటూ తనను కులం పేరుతో దూషించాడని ఆరోపించారు. అంతేకాకుండా అక్కడి నుంచి వెళ్లకుండా గేట్ వేసి, కారు తాళాలు తీసుకుని సాయంత్రం వరకు ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. భయంతో అక్కడి నుంచి తప్పించుకుని వచ్చిన తాను,గురువారం ఎంఆర్పీఎస్ నాయకులతో కలిసి ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ప్రకాశ్ రెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు యాదగిరి వెల్లడించారు. తనపై కులం పేరుతో దూషణ, దాడి జరిపిన ప్రకాశ్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, అలాగే అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.30 లక్షలు తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రకాశ్ రెడ్డికి ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని ప్రచారం జరుగుతోందని, అయితే ఎమ్మెల్యే గెలుపులో దళితుల ఓట్లు కూడా కీలకమని,దళితుల పట్ల నిలబడాల్సిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇలాంటి మోసాలకు పాల్పడిన వారిని వెనకేసుకుని రాకూడదని హెచ్చరించారు. ప్రకాశ్ రెడ్డిపై ఫిర్యాదు చేసి 48 గంటలు గడిచినా పోలీసులు అరెస్ట్ చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. న్యాయం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తమ సమస్యను వివరిస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే ఏసీపీ, ఆర్డీఓ కార్యాలయాల ఎదుట ధర్నా చేపడతామని యాదగిరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగారావు, రాష్ట్ర కళ మండలి అధ్యక్షులు మల్లెపాక అనిల్ కుమార్, దళిత సంఘాల జెసి చైర్మన్ ఈదుల పరశురాములు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సంగు శివ , ఓయూ లీడర్ వలిగొండ తిరుమలేష్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పుల్లూరు రవి, మంతపురి గ్రామ శాఖ అధ్యక్షులు కందుల స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గ్యార సూర్యనారాయణ, గుర్రం శైలజ, గ్యార నరేష్ తదితరులు పాల్గొన్నారు

# దివంగత ప్రధాని వాజ్పేయి గొప్ప ఆదర్శమూర్తి

**వాజ్పేయి 101 వ జయంతి లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి**

**నూతన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులకు సన్మానం**

**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి) : దిగవంగత మాజీ ప్రధాని వాజ్పేయి చూపిన మార్గం నేడు దేశానికి దిక్సూచిగా మారిందని బిజెపి రాష్ట్ర



కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి అన్నారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన వాజ్పేయి నూట ఒకటవ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులుగా గెలుపొందిన అల్లం దేవి చెరువు, చిమిర్యాల గ్రామాల సర్పంచులు సుర్వి సౌజన్య రాజు గౌడ్, ఉప్పల రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ లు బండమీది కిరణ్, కట్కూరి భాస్కర్ గౌడ్, మెరుగు సైదులు, ఎలిజాల శ్రీను, 35 మంది వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ



వాజ్పేయి దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించారన్నారు. బిజెపిని దేశంలో అధికారంలోకి తెచ్చిన ఘనత వాజపేకే దక్కిందని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు పార్టీని మరింత పటిష్టవంతం చేయాలని కోరారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థులను ఎక్కువ మందిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చన గోని దేవేందర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా నాయకులు దాసోజు వెంకటాచారి, భాస్కర నరసింహ గౌడ్, వంగరి రఘు, జక్కర్తి బిక్షం, నందగిరి జగత్ కుమార్, బూస శ్రీను, గడ్డం స్వామి, కోడూరు బీరప్ప, కొర్ర నరేందర్ నాయక్, కట్కూరి లక్ష్మీ వెంకటేష్, కోర్ర శంకర్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పాగుల గిరిబాబు, అంతటి శివశంకర్, సుర్వి నరేష్, గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి, సుర్వి శేఖర్ గౌడ్, గుండు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేద క్రైస్తవవృద్ధులకు,చీరేల పంపిణీ

## దాతలు వగ్గు సతీష్ స్వప్న దంపతులు



పెన్ పహాడ్ మండలం డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ లో పేద క్రైస్తవులకు, వృద్ధులకు దాతలు వగ్గు సతీష్ స్వప్న దంపతులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చీరేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వృద్ధులకు క్రైస్తవులకు చీరలు అందించడం సంతోషకరమన్నారు. ఇలాంటి సేవ చేయడం మా కుటుంబానికి ఆశీర్వాదకరమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ రేవెల్లి ఏసు రత్నం రజిత, సంఘ పెద్దలు ఒగ్గు సామెల్ సుధా, సంఘ సభ్యులు కట్ల కమలమ్మ, గోరంట్ల ఏసు మణి, ఒగ్గు ప్రమీల,గండమల్ల వెంకటమ్మ, వగ్గు కావేరి, దాసరి రవి కలమ్మ,చింత లింగమ్మ,కొండ పద్మ,లక్కీ కీర్తన,ఒగ్గు సుధ,ఒగ్గు ఆకాంక్ష ,అఖిల్ కుమార్, అభయ్,ఆద్య, తదితరులు పాల్గొన్నారు

# నెల రోజులుగా భగీరథ నీళ్లు బంద్...ప్రభుత్వ వైఫల్యం పై తుంగతుర్తి సర్పంచ్ సాయిబాబా ఆగ్రహం

**తుంగతుర్తి, డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి మండలంలో నెల రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా మండిపడ్డారు. గురువారం అయిన విలేకరులతో మాట్లాడుతూ...ఇంటింటికి తాగునీరు అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గాలికొదిలేశారని విమర్శించారు. భగీరథ నీళ్లు రావడంలేదని ప్రభుత్వ అధికారులకు ఫోన్ చేస్తే కనీసం స్పందించడం లేదని, అధికారుల నిర్లక్ష్య ధోరణితో కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భగీరథ వంటి ప్రతిష్ఠాత్మక పథకాన్ని సమర్థంగా అమలు చేయలేని ప్రభుత్వం ప్రజల కనీస అవసరాలను కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తాగు నీటి కోసం మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతుంటే పాలకులు మౌనంగా ఉండటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలి, లేదంటే మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మహిళ సోదరీమణులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# శ్రీలత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి,డిసెంబర్ 25**



(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్,మహిళా యువ నాయకురాలు శ్రీలత జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించి కేక్ అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు యువ నాయకురాలు శ్రీలత ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని భవిష్యత్ లో ఇటువంటి అనేక పదవులు పొందాలని మనసారా దీవించారు అలాగే. ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. జన్మదిన వేడుకల్లో గ్రంథాలయం చైర్మన్ ఎండీ అవేస్ చిస్తీ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు,టీపీసీసీ కార్యదర్శి తంగెళ్ల పల్లి రవికుమార్, మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల,యాదాద్రి జిల్లా నాయకులు ఎండీ మజహర్ మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాడోజు వాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజాజ్యోతి)**

:తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,సమాజ సేవకులు,ఆరాధ్య ఫౌండేషన్,చైర్మన్,సీఈవో తాడోజు వాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని




కాసరబాద అపూర్వ బధిరుల పాఠశాల లో కేక్ కటింగ్,అన్నదానం,సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో రోగులకు సుమారు 150 మందికి పండ్ల పంపిణీ, సాయిబాబా దేవాలయాల్లో అర్చన, 500 మందికి అన్నదానం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీధర్ , రాష్ట్ర, నాయకులు పిడమర్తి లింగయ్య , జిల్లా నాయకులు సయ్యద్, మాజీ సర్పంచ్ దారా శ్రీనివాస్, బుర్రి శరత్, దువ్వగిరి,నాగేంద్ర చారి, ధరావత్ శంకర్, చిరివెళ్ల శ్రీనివాస్,ఆరే శేఖర్ రెడ్డి,బ్రహ్మాచారి, మిరియాల శ్రీనివాస్,శశి ప్రీతం,సాయి,దువా భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):ప్రపంచానికి ప్రేమ,శాంతి,త్యాగం,సహనం అనే సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు ప్రభువు బోధనలు మానవాళికి ఆచరణీయమని జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల గ్రేస్ టెంపుల్ చర్చ్ ఫౌండర్ అపో పి.ఏసురత్నం,ప్రెసిడెంట్ రెవ.డా.పి.సామ్మెల్ కిరణ్ అన్నారు. గురువారం ఆ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు జీవనం ఆదర్శమని,బోధనలు ఆచరణీయమని అన్నారు. సర్వ మానవాళి శ్రేయస్సును ఏసు ప్రభువు కోరుకున్నారని అన్నారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ టెంపుల్ సేవకులు,విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు క్రీస్తు బోధనల ప్రకారం సమాజంలో మెలగాలి: బల్గూరి స్నేహ దుర్గయ్య

**కోదాడ టౌన్ ,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ సంఘస్తులు క్రీస్తు బోధనల ప్రకారం సమాజంలో మెలిగి నలుగురికి ఉపయోగపడే విధంగా ఉండాలని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. గణపవరం గ్రామంలోని క్రీస్తు సంఘం చర్చ్ లో మేరీ క్రిస్మస్ వేడుకలను పాస్టర్ శాంత వర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య పాల్గొని కేక్ కట్ చేసి గణపవరం గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీస్తు ప్రేమ సందేశం ప్రపంచమంతా విస్తరించాలని, ఆయన దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచ దేశాలు మొత్తం జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండుగ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము తరుణ్ రెడ్డి, వార్డు మెంబర్ బండి చినకోటయ్య, పోశం శ్రీను, ముసిని స్వప్న శ్రీనివాస్, బాలే బోయిన విద్యాసాగర్, అమరబోయిన లక్ష్మయ్య, సిహెచ్ ఆస్సానమ్మ, బి సామ్రాజ్యం, బి కుమారి, ఈ విజయ వరాల్ రెడ్డి, బుర్ర కొండలు, పొట్ట రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంబీ షారోన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

నాంపల్లి, డిసెంబర్, 25 (ప్రజా జ్యోతి):



ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ఎంబి షారోన్ చర్చిలో పాస్టర్ ప్రభుదాసు ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులతో చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, ప్రేమ, సోదర భావం, మానవత్వం, త్యాగం వంటి సందేశాన్ని భక్తులకు తెలిపారు. ఏసుక్రీస్తు బోధించిన బోధనలను అనుసరించాలని అన్నారు. పేదవాళ్లకు సహాయం చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ద్వారా నిజమైన క్రిస్మస్ ఆనందాన్ని పొందగలమని, ప్రేమ త్యాగాలకు ప్రతీకగా నిలిచేది క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెనని సూచించారు. పాపుల కోసం మానవ శరీరాన్ని ధరించి ఈ లోకానికి క్రీస్తు వచ్చారని తెలిపారు. తన భక్తుల కోసం ఏసుక్రీస్తు ముళ్ళ కిరీటాన్ని, శిలువను ప్రేమ, శాంతి సహనంతో మోసారని తెలిపారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ప్రసంగీకులు దేవా నివాస్, గాదేపాక శ్రీరాములు, పెరుమళ్ళ శ్యాంసుందర్, ప్రశాంత్, వెంకటయ్య, సంగస్తులు, చిన్నారుల పాల్గొనడం జరిగింది.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి గణేష్ విగ్రహం ఏర్పాటు చేస్తా



తుంగతుర్తి, డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి పురాతన ఆలయ ప్రాంగణంలో భక్తుల ఆకాంక్ష మేరకు గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఆర్యవైశ్యులు దేవరుప్పుల మహాలక్ష్మి బట్టల షాపు నిర్వాహకులు లక్ష్మయ్ ప్రకటించారు. గురువారం ఆయన పెద్ద సంఖ్యలో భక్తులతో వచ్చి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవుని గుట్ట తండా నూతన సర్పంచిగా ఎన్నికైన స్వాతి భాస్కర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ... పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల ఆలయ వాతావరణం మరింత ఆధ్యాత్మికంగా మారనుందని తెలిపారు. విఘ్నాలు తొలగించే వినాయకుడి ఆశీస్సులు ఆలయానికి, గ్రామానికి కలగాలని ఆకాంక్షించారు. ఈ ఆలయంలో విఘ్నేశ్వరుడునీ ఏర్పాటు చేయనుండడంతో ఈ ప్రాంతం కొత్త శోభను సంతరించుకోవడంతోపాటు ఆలయ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని, భక్తుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని గ్రామ పెద్దలు, భక్తులు అభిప్రాయపడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ప్రేమ,శాంతి,సేవ సందేశాలిచ్చిన క్రీస్తు

గరిడేపల్లి,డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):



క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని టిడిపి మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య అన్నారు.గురువారం సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామంలోని రెండు చర్చిలలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.రెండు చర్చిలకు 16000 రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం బలిదానానికి సైతం వెనుకాడని క్రీస్తు వ్యక్తిత్వం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని అన్నారు. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది.ప్రపంచానికి ప్రేమ,శాంతి,సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకమని, క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ లు వి.రాజా,రాజు పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లను అభినందించిన చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో నూతనంగా గెలుపొందిన సర్పంచు లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి అభినందించారు. మండలంలోని మల్లారెడ్డిగూడెం, గుజ్జ గ్రామ సర్పంచు లుగా గెలుపొందిన అన్నం మల్లేష్, ఎర్ర సైదులు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం చల్లమల్ల కృష్ణారెడ్డిని హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా చల్లమల్ల కృష్ణారెడ్డి నూతన సర్పంచ్ అన్నం మల్లేష్, మునుగోడు మండల కాంగ్రెస్




మాజీ అధ్యక్షుడు సరికి నరసింహ గౌడ్ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిట్టు సత్యనారాయణ, చాపల నరసింహ, అరవింద రెడ్డి, సింగు సంజీవరెడ్డి, కట్ట లింగస్వామి, అనంత నరసింహ గౌడ్, మునుకుంట్ల శ్రీను, బలరాం, నరసింహ, శేఖర్ ,కుమార్, వేముల నరసింహ, జాజుల ప్రభాకర్ ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని.. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, డిసెంబర్ 25,( ప్రజాజ్యోతి )

: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పలు గ్రామాల్లో వేడుకలు పాల్గొన్నారు. దామరచర్ల మండలంలోని దిలావర్ పూర్ లో నూతన సర్పంచ్ బెజ్జం సాయి తో కలిసి స్థానిక చర్చిలో స్థానిక క్రైస్తవులతో కలిసి క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామ పరిధిలోని మిట్ట గూడెం లో ఎలిజాల సైదమ్మకు చెందిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మదిన సందర్భంగా ఒక పేద కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రతి సామాజిక వర్గానికి సంక్షేమ పథకాలు చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకొని ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. నూతన సర్పంచ్ బెజ్జం సాయి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బీఎల్ఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# సర్పంచ్ సతీష్ రెడ్డికి సన్మానం



**ఆలేరు డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికైన పసుల సతీష్ రెడ్డిని గుండ్లగూడెం పాల సెంటర్ చైర్మన్ మైదం రంగయ్య గురువారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. భాస్కర్ రెడ్డి, సురేష్ ,రాములు, సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాతంగి ప్రభాకర్ సార్ ఇంటిదగ్గర ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కోదాడ టౌన్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):

క్రీస్తు జన్మదినం సందర్భంగా స్థానిక 18 వ వార్డులో గణేష్ నగర్ నందు 5 రోడ్డు నందు మాతంగి ప్రభాకర్ సార్ ఇంటిదగ్గర తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రభాకర్ రావు, ఇరెగెల ప్రకాష్ రెడ్డి, పోట్లూరి ప్రసాద్ (చంటిమేస్త్రి), పెద్దనాటి నరసింహారావు, మల్లు జగన్నాథరెడ్డి, చావా హరినాథ్, దేవరకోండ వెంటాచారి, పోతబత్తిని ఏసుదాస్, నాగేశ్వరరావు సార్, రావెళ్ల శ్రీనివాసరావు, హరీందర్ రెడ్డి, షేక్ బాబా షర్ఫుద్దీన్, వజ్జా సాంబశివరావు, ఆళ్ల నాగేశ్వరరావు, షేక్ పాషా, పవన్ కుమార్, షేక్ షకీల్, కుంచపు బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి సర్పంచ్.

నాగారం డిసెంబర్ 25 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన గోనె సోమయ్య(55) గురువారం అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆయన కుటుంబాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాతి వెంకన్న గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి ఉపసర్పంచ్ భాను మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల కరుణాకర్ సీనియర్ ఏం సి డైరెక్టర్ జంపాల రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాఖ విద్యాసాగర్ రెడ్డి వెంకట్ రెడ్డి శేఖర్ రెడ్డి వెంకటాచారి కలెట్లపల్లి రమేష్ కడియం నరేష్ కన్నబోయిన మహేష్ దారం అనిల్ మహేష్ భాష కార్ల వేణు మహేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**యాదగిరిగుట్ట డిసెంబర్25(ప్రజా జ్యోతి)**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి లో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకుంటున్నారని. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.



# ప్రభుత్వ భూమిని ఆక్రమించి స్మశాన నిర్మాణానికి యత్నం



## రోడ్డుపై ధర్నాకు దిగిన తిరుపతమ్మ తల్లి భక్తులు

**వేములపల్లి డిసెంబర్ 25, ( ప్రజాజ్యోతి ):**

ప్రజలందరూ ఇష్ట దైవంగా కొలుచుకునే తిరుపతమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేసిన ప్రభుత్వ భూమిలోనే ఆలయ సమీపంలో స్మశాన వాటికను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ తిరుపతమ్మ స్వామి భక్తులు సూర్యాపేటబి భీమారం ప్రధాన రహదారిపై ధర్నాకు దిగిన సంఘటన నల్గొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు భక్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని 1వ సర్వే నెంబర్ లో మొత్తం 19 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో 30 గుంటల భూమిని



ఆలయ నిర్మాణానికి కేటాయించినట్లు చెప్పారు. రెవెన్యూ అధికారుల పర్మిషన్ అనంతరం ఇటీవల రూ. 50 లక్షలతో ఆలయం నిర్మించేందుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే స్మశాన వాటిక ఉండగా ఆలయ పరిసరాల్లో విలువైన ప్రభుత్వ భూమిపై కన్నేసిన కొంతమంది రాజకీయ నేతలు స్మశాన వాటిక నిర్మాణానికి తెర వెనక ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు తక్షణమే స్మశాన వాటిక ప్రయత్నాలను ఆపకపోతే ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చేశారు. వెంటనే మండల ఎమ్మార్వో హేమలత స్పందించి.. అక్రమంగా నిర్మించిన కడ్డీలను తొలగించాలని అధికారులకు ఆదేశించారు.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ స్వాములు బంటు ఎల్లయ్య, పిట్టల మట్టయ్య, కోల గోపి, బొమ్మ కంటి సైదులు, దగ్గే జానీ, గుండెబోయిన శ్రీను, ఉత్తర్ల శీను, గడ్డం అశోక్ ,వల్లపుదాసు గోపి తదితర స్వాములు తిరుపతమ్మ దేవాలయానికి రక్షణ కల్పించిన ఎమ్మార్వో, పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ సావిత్రి యాదగిరి



నాగారం డిసెంబర్ 25 ప్రజా జ్యోతి.

నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి చేతుల మీదుగా గురువారం కల్లపల్లి అనిల్ కు 32 వేల రూపాయల చెక్కును అలాగే సంపతి నరసయ్య కు 16,500 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు ఒక వరంలాంటిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రామ్ రెడ్డి ఉప సర్పంచ్ వల్లాల భాను మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాతి వెంకన్న గౌడ్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల కరుణాకర్ సీనియర్ ఏం సి డైరెక్టర్ జంపాల రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాఖ విద్యాసాగర్ రెడ్డి వెంకట్ రెడ్డి శేఖర్ రెడ్డి వెంకటాచారి కల్లపల్లి రమేష్ కడియం నరేష్ కన్నబోయిన మహేష్ దారం అనిల్ మహేష్ భాష కార్ల వేణు మహేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచానికి శాంతి సందేశం అందజేసిన గొప్ప ప్రవక్త జీసస్.

నాగారం డిసెంబర్ 25 ప్రజా జ్యోతి.

ప్రపంచానికే శాంతి సందేశాన్ని అందజేసిన గొప్ప ప్రవక్త జీసస్ అని నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్ర రెడ్డి అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నాగారం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని



ప్రేమ ఆప్యాయతలను కలిగి ఉండాలని అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎలుక సైదులు చిప్పలపెల్లి చిరంజీవి ఉప సర్పంచ్ వంగూరి అంజయ్య లింగమల్లు కృష్ణ ఎల్లయ్య భాస్కర్ నరేష్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు..

నివాళులర్పించిన కన్నెకంటి వెంకటేశ్వరా చారి

రామన్నపేట డిసెంబర్ 25 ప్రజా జ్యోతి

మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత అటల్ బిహారీ వాజ్పేయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ మునిపంపుల, కన్నెకంటి వెంకటేశ్వరా చారి అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. అటల్ వాజ్పేయి 101వ జయంతిని మునిపంపుల బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. పరిస్థితులు మారిన వ్యక్తిత్వం చంపుకోకుండా నిలబడిన గొప్ప మహానేత అని గుర్తు చేశారు. అవకాశం కోసం రంగులు మార్చకుండా విలువలతో కూడిన రాజకీయం చేసిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని వివరించారు. అధికారం కోసం విలువలు మారుస్తున్న నాయకులకు కరదీపిక లాంటి గొప్ప వ్యక్తి అని, శత్రువులు సైతం శభాష్ అనే గొప్ప



నాయకుడు. పదవి పాకులాడకుండా ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన బీజేపీ శిఖర సమానుడని వివరించారు. ఆయన నేటి యువతకు ఆదర్శనీయుడని కొనియాడారు.... ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డోగిపర్తి భాస్కర్ ఏలూరు రవి వార్డు మెంబర్స్ యాదాసు లక్ష్మణ్ గుంటోజు కృష్ణమాచారి కొమ్ము యాదయ్య గుండల అంజయ్య కోదారి వెంకటేష్ చోల్లేటి చంద్రశేఖర్ చారి శ్రీనివాస్ బేతి శ్రీనివాస్ గంజి రాధాకిషన్ బూడిద కిరణ్ మామిండ్ల కృష్ణ కర్నాటి నరేష్ నేత ఆదొండ హరినాథ్ తెల్లలపల్లి గిరి బూడిద కిషన్ పాలల పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

గుంజలూరు హైస్కూల్ విద్యార్థులకు టీటీఏ ఆధ్వర్యంలో స్కాలర్షిప్అందజేత

చివ్వెంల డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):చివ్వెంల మండల పరిధిలోని గుంజలూరు హైస్కూల్ స్టూడెంట్స్ బొల్లికొండ సేవిత, తండ దివ్య నందినిలు గురువారం తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో స్కాలర్షిప్ ను అందుకున్నారు.స్కాలర్షిప్ కు ఎంపికైన స్టూడెంట్స్ గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులుతో పాటు హైదరాబాద్ కు వెళ్లి టీటీఏ సభ్యురాలైన ఆ గ్రామవాసి బియ్యాల సత్యనారాయణ కుమార్తె రమాదేవి చేతుల మీదుగా స్కాలర్షిప్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొనకొండ పావని మహేష్,వార్డ్ మెంబర్ కొనకంచి మల్లయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సుంకరి ఉపేందర్,మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడ టౌన్,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):

కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1988%-%89 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువారం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు ఆదినారాయణ, పీర్ మహమ్మద్, థామస్, జానకిరామ్ రెడ్డి, జాన్ షరీఫ్, సుభాషిణి తదితరులు పాల్గొని తమ విద్యా కాలానికి సంబంధించిన మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.పూర్వ విద్యార్థులు తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం అప్పటి విద్యార్థులు ఇప్పటి గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరప్రసాద్తో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్యాడ్ గర్ల్స్ సినిమాకు మంచి స్పందన

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాకు చెందిన ఇమ్మడి సోమనర్సయ్య ప్రొడ్యూసర్ గా నిర్మించిన బ్యాడ్ గర్ల్స్ చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీ ప్లెక్స్ లో ప్రదర్శితమైంది.మొదటిరోజే బ్యాడ్ గర్ల్స్ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా పలువురు ప్రేక్షకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వాసి ఇమ్మడి సోమనర్సయ్య సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను, వారికీ జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి కనువిప్పు కలిగేలా బ్యాడ్ గర్ల్స్ చిత్రాన్ని నిర్మించారని అన్నారు. మొదటి రోజు సినిమా చూసిన మహిళా ప్రేక్షకులు వాళ్ళు బ్యాడ్ గర్ల్స్ కాదని గుడ్ గర్ల్స్ అంటూ కితాబు ఇచ్చారు. ప్రస్తుత సమాజానికి ఇలాంటి సినిమా ఎంతో అవసరమని సినిమా ద్వారా మంచి సందేశాన్ని అందించారని అన్నారు.సినిమాలో బ్యాడ్ గర్ల్స్ చెప్పినట్లుగా ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో మహిళలకు ఆత్మరక్షణకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సినిమాకు పాటలు చంద్రబోస్ అందించగా దర్శకత్వం మున్నా చేశారు.విజయవంతంగా 100రోజుల వేడుకల చేసుకుంటుందని ప్రేక్షకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మీలా వంశీ, బచ్చు పురుషోత్తం,రాచకొండ శ్రీనివాస్, వీరవెల్లి విజయ శంకర్ ,మిట్టపల్లి రమేష్, కలకోట లక్ష్మయ్య, రాము, రవి, సోమ సుమన్, సోమా ప్రవీణ్, శివ, రంగారెడ్డి, మహిళా ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

